అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 07, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :284 | పేజీలు :05

## జాతరకు వేళాయే



- ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు మేడారం మినీ జాతర
- నాలుగు రోజులపాటు నిర్వహణ
- తేదీలు ఖరారు చేసిన పూజారులు
- ఏర్పాట్లపై మంత్రి సీతక్క సమీక్ష
- హాజరైన ములుగు కలెక్టర్ దివాకర్, అధికారులు, పూజారులు

05

## బాంబులు పేలడం మొదలైంది



- తప్పు చేసిన వారు తప్పించుకోలేరు
- న్యాయస్థానాల ముందు బల ప్రదర్శన ఎందుకు ?
- తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదు
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై వంగ్యాస్త్రాలు

02

- అక్రమార్జనే లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులు
- ఫలితంగా పెట్రేగిపోతున్న ప్రైవేటు వ్యక్తులు.. అడ్డూ అదుపులేని దోపిడీ
- వాహనదారుల జేబులను లూటీ చేయటంలో పోటీ
- పక్కాగా అమలవుతున్న పనికో రేటు విధానం.. ఫిక్స్ డ్ వసూళ్లు
- ముడుపులు సమర్పిస్తేనే వాహనదారుల పని జరుగుతున్న పరిస్థితి
- ఓపెన్ గా సాగుతున్న అక్రమ దందాపై 'అక్షరదర్బార్'లో వరుస కథనాలు

02

రవాణా శాఖ కార్యాలయాలు అవినీతి ఆరోపణలకు కేరాఫ్ గా మారాయి. ఈ ఆఫీసుల్లో పనికో రేటు విధానం పక్కాగా అమల వుతున్నది. కొందరు అధికారులు, ఉద్యోగులు అక్రమార్జనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ నిబంధన లను పాతరేస్తున్నారు. తమ రూటే సెప'రేట్' అనే రీతిలో అక్రమా లను ప్రోత్సహిస్తున్నారు. కలెక్షన్ టార్గెట్ గా కార్యాలయాల్లో సెలెక్షన్ కు ప్రాధాన్యమిస్తున్నారు. ఆమ్ దాన్ బాధ్యతలను నమ్మ కస్తులకు అప్పగిస్తున్నారు. చివరకు ట్రాన్స్ ఫర్ అయినా బదిలీ స్థానాల్లో తమకు అదనపు ఆదాయాన్ని సమకూర్చిన ప్రైవేటు వ్యక్తులను నియామక స్థానాలకు వెంట తెచ్చుకుని దర్జాగా వసూళ్ల పర్వం సాగిస్తున్నారు. దీంతో రవాణా శాఖ కార్యాల యాల్లో దోపిడి దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. వసూల్ రాజాలు పెట్రేగిపోతున్నారు. వాహనదారుల జేబులను లూటీ చేయడంలో పోటీ పడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో రవాణా శాఖ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సర్వత్రా ఆసక్తికర చర్చ తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఉమ్మ డి వరంగల్ జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయాల్లో బహిరంగంగా అమల వుతున్న అక్రమ విధానాలు, కలెక్షన్ కింగ్ ల ఆరాచకాలు, వసూళ్ల దందా, వాహనదారుల జేబులకు చిల్లు పడుతుండటం, కొందరు అధికారుల తీరుపై 'అక్షరదర్బార్' పత్రికలో వరుస కథనాలు.

–అక్షరదర్బార్, వరంగల్




**అవినీతి ఆరోపణలకు కేరాఫ్ గా రవాణా శాఖ ఆఫీసులు**

# కలెక్షన్ సెలెక్షన్!

## ఉద్రిక్తత





- కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ
- గాంధీభవన్ ముట్టడికి బీజేపీ యత్నం
- ఫ్లెక్సీలు చించేసిన కార్యకర్తలు
- పోలీసుల లాఠీచార్జి, పలువురి అరెస్ట్
- ప్రియాంకపై బీజేపీ నేత అనుచిత వ్యాఖ్యలే కారణం
- ఇవాళ ఉదయం బీజేపీ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ ఆందోళన
- ఇరు పార్టీల పరస్పర దాడులు..

05



## కాంగ్రెస్ కన్నెర్ర

- హన్మకొండలో బీజేపీ దిష్టిబొమ్మ దహనం
- రమేష్ బిధూరి వ్యాఖ్యలపై ఆగ్రహం
- ఎంపీ ప్రియాంకగాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన
- బీజేపీ రెచ్చగొట్టే ప్రసంగాలు చేయొద్దని హితవు

05

## అరెస్ట్ తప్పదా ?

- ఫార్ములా– ఈ కార్ రేస్ కేసులో కీలక మలుపులు
- సుప్రీం కోర్టును ఆశ్రయించిన కేటీఆర్
- క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో ఢిల్లీకి..
- ఉత్కంఠ రేపుతున్న తాజా పరిణామాలు..

02



## నేనున్నా..

- శ్రీతేజ్‌కు అల్లు అర్జున్ పరామర్శ
- వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ఐకాన్ స్టార్

02

మంగళవారం
07.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# కలెక్షన్ సెలెక్షన్!




- అక్రమార్జనే లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులు
- ఫలితంగా పెట్రేగిపోతున్న ప్రైవేటు వ్యక్తులు.. అడ్డూ అదుపులేని దోపిడీ
- వాహనదారుల జేబులను లూటీ చేయటంలో పోటీ
- పక్కాగా అమలవుతున్న పనికో రేటు విధానం.. ఫిక్స్ డ్ వసూళ్లు
- ముడుపులు సమర్పిస్తేనే వాహనదారుల పని జరుగుతున్న పరిస్థితి
- ఓపెన్ గా సాగుతున్న అక్రమ దందాపై 'అక్షరదర్బార్'లో వరుస కథనాలు

## అవినీతి ఆరోపణలకు కేరాఫ్ గా రవాణా శాఖ ఆఫీసులు

అక్షరదర్బార్, వరంగల్ : రవాణా శాఖ కార్యాలయాలు అవినీతి ఆరోపణలకు కేరాఫ్ గా మారాయి. ఈ ఆఫీసుల్లో పనికో రేటు విధానం పక్కాగా అమలవుతుంది. కొందరు అధికారులు, ఉద్యోగులు అక్రమార్జనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ నిబంధనలను పాతరేస్తున్నారు. తమ రూటే సెప'రేట్' అనే రీతిలో అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. కలెక్షన్ టార్గెట్ గా కార్యాలయాల్లో సెలెక్షన్ కు ప్రాధాన్యమిస్తున్నారు. ఆమ్ దాన్ బాధ్యతలను నమ్మకస్తులకు అప్పగిస్తున్నారు. చివరకు ట్రాన్స్ ఫర్ అయినా బదిలీ స్థానాల్లో తమకు అదనపు ఆదాయాన్ని సమకూర్చిన ప్రైవేటు వ్యక్తులను నియామక స్థానాలకు వెంట తెచ్చుకుని దర్జాగా వసూళ్ల పర్వం సాగిస్తున్నారు. ఎలా పనిచేస్తున్నామనేది కాదు ఎక్స్ట్రా ఎంత ఆర్జిస్తున్నామనేదే ముఖ్యమనే తరహాలో వ్యవహరిస్తున్నారు. దీంతో రవాణా శాఖ కార్యాలయాల్లో దోపిడి దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. వసూల్ రాజాలు పెట్రేగిపోతున్నారు. వాహనదారుల జేబులను లూటీ చేయడంలో పోటీ పడుతున్నారు. పైకం సమర్పించుకోకుంటే పని కాదని ఓపెన్ గా వాహనదారులకు చెపుతున్నారు. ఏజెంట్లలో కొందరు అన్నీ తామై కలెక్షన్లలో ముందు ఉంటున్నారు. కొందరు ఏజెంట్లు అవుట్ సోర్సింగ్ పద్ధతిన సెక్యూరిటీ గార్డులుగా ఆఫీసుల్లో చేరి వసూళ్లలో తమ ప్రత్యేకత చాటుతున్నారు. ఏజెంటు కమ్ సెక్యూరిటీ గార్డ్ గా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. అధికారుల సొంతమనుషులైన ప్రైవేట్ వ్యక్తులు ఫైళ్లపై సింబల్ వేస్తేనే ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ ఆఫీసుల్లో పనులు జరుగుతున్న పరిస్థితి కొనసాగుతుంది. తమకు కాసులు కురిపిస్తున్న ఆ సింబలే మార్గదర్శకంగా పలువురు అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో రవాణా శాఖ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సర్వత్రా ఆసక్తికర చర్చ తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయాల్లో బహిరంగంగా అమలవుతున్న అక్రమ విధానాలు, కలెక్షన్ కింగ్ ల అరాచకాలు, వసూళ్ల దందా, వాహనదారుల జేబులకు చిల్లు పడుతుండటం, కొందరు అధికారుల తీరుపై 'అక్షరదర్బార్' పత్రికలో వరుస కథనాలు.

# అరెస్ట్ తప్పదా?



- ఫార్ములా- ఈ కార్ రేస్ కేసులో కీలక ములుపులు
- సుప్రీం కోర్టును ఆశ్రయించిన కేటీఆర్
- క్వాష్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేయడంతో ఢిల్లీకి..
- అంతకు ముందే సుప్రీం తలుపు తట్టిన రేవంత్ సర్కార్
- బీఆర్ఎస్ కీలక నేతల అత్యవసర భేటీ !
- లీగల్ టీంతో భవిష్యత్ కార్యాచరణపై చర్చలు
- ఉత్కంఠ రేపుతున్న తాజా పరిణామాలు..

అక్షరదర్బార్, హైదరాబాద్ : ఫార్ములా–ఈ కార్ రేస్ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. తాజాగా ఈ పంచాయితీ అత్యున్నత ధర్మాసనానికి చేరింది. కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడం.. ఈడీ విచారణకు కేటీఆర్ సమయం కోరడం.. ఏసీబీ ఈనెల 9వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇవ్వడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ న్యాయవాదుల బృందం కేసును సుప్రీంకోర్టులో ఫైల్ చేసింది. బుధవారం లేదా గురువారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ తరఫు న్యాయవాదులు చెబుతున్నారు. కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. అయితే కేటీఆర్ కంటే ముందే తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఇవాళ మధ్యాహ్నమే కేసు ఫైల్ చేయడం గమనార్హం. దీంతో కేటీఆర్ అరెస్ట్ తప్పదనే ఊహాగానాలు మరింత బలపడుతున్నాయి.

### అత్యవసర భేటీ !

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్య నాయకులు మాజీ మంత్రి టీ హరీష్ రావు, ఎమ్మెల్సీ కవిత అత్యవసరంగా భేటీ అయ్యారు. నందినగర్ నివాసంలో భేటీయైన కేటీఆర్, హరీష్ రావు, కవిత తాజా రాజకీయ పరిస్థితులు, ఫార్ములా ఈ రేసు కేసులో పరిణామాలపై చర్చించారు. ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ కేసును కొట్టివేయాలంటూ, తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో వారు లీగల్ టీంతో భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిపారు. 9వ తేదీన విచారణకు హాజరుకావాలని ఇచ్చిన నోటీసులపై ఈ సందర్భంగా ముగ్గురు నాయకులు న్యాయవాదుల బృందంతో చర్చించారు. కేసులో కేటీఆర్ అరెస్టును అడ్డుకునేలా ఎలా ముందుకెళ్లాలని యోచిస్తున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ ముఖ్య నేతలు అత్యవసరంగా సమావేశం కావడంతో ఏం జరుతుందోనన్న ఉత్కంఠ అటు పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో నెలకొంది.

# శ్రీతేజ్ కు పుష్పరాజ్ పరామర్శ

- అండగా ఉంటానని కుటుంబసభ్యులకు భరోసా
- కిమ్స్ వద్ద భారీ పోలీసు బందోబస్తు

అక్షరదర్బార్, హైదరాబాద్: సినీ నటుడు అల్లు అర్జున్ బేగంపేటలోని కిమ్స్ హాస్పిటల్‌కు వచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడిన శ్రీతేజ్‌ను పరామర్శించారు. వెంటిలేటర్‌పై ఉన్న శ్రీతేజ్‌ను చూసి అల్లు అర్జున్ భావోద్వేగానికి గురయ్యారు. శ్రీతేజ్ తండ్రిని కలిసి చికిత్స జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శ్రీతేజ్ ఆరోగ్యం కాస్త మెరుగుపడిందని డాక్టర్లు అల్లు అర్జున్ కు తెలిపారు. రేవతి కుటుంబానికి తాను అండగా ఉంటానని వారి కుటుంబసభ్యులకు అల్లు అర్జున్ భరోసానిచ్చారు. అల్లు అర్జున్ వెంట టీఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు ఉన్నారు. కాగా, అల్లు అర్జున్ రాకతో కిమ్స్ హాస్పిటల్ వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బాంబులు పేలడం మొదలైంది

- తప్పు చేసిన వారు తప్పించుకోలేరు
- కోర్టుల ముందు బల ప్రదర్శన ఎందుకు ?
- తమకు బీఆర్ఎస్ నాయకులు టార్గెట్ కాదు
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వంగ్యాస్త్రాలు



అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. ఈ కార్ రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. కేటీఆర్ తప్పు చేయకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లారు ? అని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.



వ్యవసాయ పొలాల నుంచి రైతులను ఈడ్చుకెళ్తున్న పోలీసులు

# చిచ్చు రేపుతున్న చిన్న కాళేశ్వరం

- పరిహారం ఇవ్వకుండా పనులు కొనసాగించడంపై అన్నదాతల ఆగ్రహం
- ఎలికేశ్వరం గ్రామంలో అడ్డుకుంటున్న రైతులు
- పోరంబోకు భూమి అంటున్న రెవెన్యూ అధికారులు
- పట్టాలు ఎలా మంజూరు చేశారని ప్రశ్నిస్తున్న కర్షకులు
- పోలీసు పహారాలో పనుల నిర్వహణ
- అడ్డుకున్న రైతులపై పోలీసుల దౌర్జన్యం
- మహిళా రైతు ఆత్మహత్యాయత్నం

అక్షర దర్బార్, మహాదేవపూర్ : గత 2012లో కాటారం సబ్ డివిజన్లోని మహాదేవపూర్ కాటారం మలహర్ మహాముత్తారం మండలాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసి భూసేకరణ సైతం నిర్వహించారు. కాగా కొంతపాటి పనులు కాగానే సపరేట్ తెలంగాణ ఏర్పడి ప్రభుత్వం కాస్త పడిపోయింది ఆ తర్వాత ఆ ప్రాజెక్టుపై గత ప్రభుత్వం ఎలాంటి నిధులు మంజూరు చేయకపోగా ఆ ప్రాజెక్టును విడిచిపెట్టింది. అయితే పది సంవత్సరాల తర్వాత తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి శ్రీధర్ బాబు మంత్రిగా కొనసాగుతుండటంతో ఆ ప్రాజెక్టుకు తిరిగి నిధులు కేటాయించి కాటారం సబ్ డివిజన్లోని నాలుగు మండలాలకు సాగునీరు ఇచ్చేందుకు గతంలో పనిచేసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీ తిరిగి ఆ పనులను చేపడుతుంది. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఎర్ర చెరువు మందరం చెరువు రిజర్వాయర్లు కాగా మందరం చెరువు నుండి రాపల్లి కోటకు వెళ్లే కెనాల్ పనుల నిర్వహణలో ఎలికేశ్వరం గ్రామంలో పంట పొలాల నుండి కెనాల్ కాలువలు నిర్వహిస్తున్నారు అయితే 2012లో జరిగిన సర్వే ప్రకారం కొంతమందికి అప్పటి ప్రభుత్వంలో నష్టపరిహారం అందించారు. కానీ అప్పుడు ఇప్పుడు ఎలాంటి నష్టపరిహారం అందుకోకుండా తమ భూముల నుండి కాల్వలు ఎలా తీస్తారని రైతులు అడ్డుకుంటున్నారు. అధికారులు పోలీసులను ఉపయోగించి రైతులపై దౌర్జన్యం చేస్తూ పనులు నిర్వహిస్తుండటం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

### చిచ్చు రేపుతున్న చిన్న కాళేశ్వరం

2012 సంవత్సరంలో జరిగిన సర్వే ప్రకారం నష్టపరిహారం అందించామని అధికారులు కెనాల్ పనులను నిర్వహిస్తున్నారు. పోలీసులను ఉపయోగించి పనులను నిర్వహిస్తుండటంతో గ్రామంలో పోలీసులకు రైతులకు మధ్య చిచ్చురేగుతుంది.

### పోరంబోకు భూమి

167 సర్వేనెంబర్ పూర్తిగా పోరంబోకు భూమిని స్థానిక తహసిల్దార్ మరియు డిప్యూటీ తాసిల్దారులు రైతులకు సూచించారు. అయితే తాము తాతల కాలం నుండి దున్నుకొని బ్రతుకుతున్నామని దీనిపై పట్టా పాస్ పుస్తకాలు సైతం ఉన్నాయని మరి అవి ఎలా వచ్చాయని రైతులు అధికారులను ప్రశ్నించారు. 40 50 సంవత్సరాలుగా తమ పట్టా పాస్ పుస్తకాలు ఆన్లైన్ లో ఉన్న తప్పుడు పాస్ పుస్తకాలని అధికారులు అనటం గమనార్హం.

### పోలీసుల పహారాలో పనులు

ఎలికేశ్వరం గ్రామంలో పోలీసుల పహారాన్ని నిర్వహించి పనులు నిర్వహిస్తుండటం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పంట పొలాలు కు నష్టపరిహారం అందించి పనులు నిర్వహించుకోవాలని రైతులు వేడుకున్న పోలీసులు మాత్రం అవేమీ పట్టించుకోకుండా రైతులను బలవంతంగా తొలగించడం పలు విమర్శలకు దారితీస్తుంది.

### మహిళా రైతు ఆత్మహత్యాయత్నం

తమకున్న కాస్త భూమికి ఎలాంటి నష్టపరిహారం అందివ్వకుండా ప్రభుత్వం లాక్కోవడం పట్ల ఆవేదన చెందిన రాళ్ల బండి రజిత అనే మహిళ రైతు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అంతేకాకుండా ఆర్ల ప్రసాద అనే యువరైతును సైతం పోలీసులు లాటి చార్జి చేసి మరి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే పోలీసులపైకే రజిత పెట్రోల్ పోసిందని పోలీసులు అంటుండడం గమనార్హం.

### అంతా పోలీసులే చూసుకుంటారు : డీఈ

సంఘటన స్థలంలో అలజడి జరుగుతున్న ఇరిగేషన్ డి ఈ మాత్రం తమకేమీ సంబంధం లేనట్టు అంతా పోలీసులు చూసుకుంటారు అన్నట్లు వ్యవహరించడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అన్నీ చూసుకోవాల్సిన ఇరిగేషన్ శాఖ తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమిపై జీవనాధారం కోల్పోతున్న మాకు నష్టపరిహారం అందించి పనులు నిర్వహించుకోవాలని రైతులు ప్రాధేయ పడుతున్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

# మంథని అభివృద్ధే నా ఎజెండా..!

- ఐటీ మినిష్టర్ శ్రీధర్ బాబు
- కాటారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అక్షర దర్బార్,కాటారం : తెలంగాణ ప్రభుత్వ సహకారంతో మంథని నియోజకవర్గ అభివృద్ధే నా మెయిన్ ఎజెండా అని తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని పలు అభివృద్ధి పనలకు శంకుస్థాపనలు చేశారు. రూ.10లక్షల వ్యయంతో న్యూ కూరగాయల మార్కెట్, శ్రీపాద కాలనీలో రూ.25 లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ట్రస్మా కాటారం కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శ హైస్కూల్ లో నిర్వహించిన సబ్ డివిజన్ స్థాయి ప్రైవేట్ పాఠశాలల క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూళ్లలో సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకు ట్రస్మా ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరీ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, నాయకులు అంగజాల అశోక్, కొట్టె ప్రభాకర్, పసుల మొగిలి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం భూపాలపల్లి జిల్లా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గాదె రమేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అడ్డగట్ల శ్రీధర్, వాణిజ్య విభాగం నాయకులు పులి అశోక్, మీడియా విభాగం రాష్ట్ర నాయకులు సామల శ్రీనివాస్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖ్యాతం అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు దోమల సమ్మయ్య పాల్గొన్నారు.



# నిజాలను నిర్భయంగా రాసే పత్రిక అక్షర దర్బార్

- పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై మురళీధర్ రాజ్, బీఆర్ఎస్ నేత బిర్రు వెంకన్న

అక్షర దర్బార్,కేసముద్రం: నిజాలను నిర్భయంగా రాస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్న తెలుగు దినపత్రిక అక్షర దర్బార్ అని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, బీఆర్ఎస్ నాయకుడు బిర్రు వెంకన్న అన్నారు. మంగళవారం అక్షర దర్బార్ పత్రిక క్యాలెండర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాస్తవ శైలిలో వార్తలు రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉంటున్న అక్షర దర్బార్ పత్రికకు అభినందనలు తెలిపారు.

# బోల్తాపడిన కూలీల వాహనం

- మిర్చి ఏరేందుకు వెళ్తూ ప్రమాదం
- చిలకమ్మనగర్ సమీపంలో ఘటన
- పలువురికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం

అక్షరదర్బార్, వరంగల్: వలస కూలీలు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి పడిపోయిన ఘటన వరంగల్ జిల్లా ఖానాపురం మండలం చిలకమ్మ నగర్ సమీపంలో చోటుచేసుకుంది. కొత్తగూడ సరిహద్దు ప్రాంతంలో గాదెవాగు మూలమలుపు వద్ద మంగళవారం ఉదయం తుఫాన్ వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. తక్కువ వేగంతో ప్రయాణిస్తుండటంతో పెను ప్రమాదం తప్పింది. ఈప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా.. వీరిని మొదట నర్సంపేట దవాఖానకు తరలించగా, వైద్యుల సూ చన మేరకు వరంగల్‌లోని ఎంజీఎంకు తరలిం చారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ప్రమాద సమయంలో వాహనంలో మొత్తం 25 మంది ప్రయాణికులున్నారు. వీరంతా మధ్యప్రదేశ్ నుండి ఖమ్మం జిల్లా జులురుపాడుకు మిర్చి ఏరేందుకు వెళ్తున్నారు.



ఘటనా స్థలంలో గాయపడిన కూలీలు (ఇన్ సెట్లో) బోల్తాపడిన వాహనం

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కోఆర్డినేటర్ గా కొండా వెంకన్న



అక్షర దర్బార్,తొర్రూరు: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ గా తొర్రూరు మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన కొండా వెంకన్నను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ మంగళవారం నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కొండా వెంకన్న మాట్లాడుతూ.. ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుతానని అన్నారు. సహకరించిన రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతి జ్యోతిరెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నందగిరి రజినీకాంత్, అధికార ప్రతినిధి చల్లా వెంకన్న, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు మల్లన్న, నాయకులు నర్సింహారెడ్డి, ఆనపురపు వెంకన్న, మండల అధ్యక్షుడు తాళ్ళ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొదునూరు సుధాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.




సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

- ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు మేడారం మినీ జాతర
- నాలుగు రోజులపాటు నిర్వహణ
- తేదీలు ఖరారు చేసిన పూజారులు
- ఏర్పాట్లపై మంత్రి సీతక్క సమీక్ష
- హాజరైన ములుగు కలెక్టర్ దివాకర్, అధికారులు, పూజారులు

# మినీ జాతరకు వేళాయె

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ కుంభమేళగా పేరొందిన మేడారం సమ్మక్క–సారలమ్మ మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకు మేడారం మినీ జాతర జరగనుంది. మేడారం మినీ జాతర ఏర్పాట్లపై మంత్రి సీతక్క అధికారులతో మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్ కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర అధికారులు, మేడారం పూజారులు హాజరయ్యారు. మేడారం మినీ జాతర తేదీలు, ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకు జాతర నిర్వహించాలని నిర్ణయించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దని, పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలని సీతక్క అధికారులను ఆదేశించారు.

## వేలాదిగా తరలిరానున్న భక్తులు

పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుతం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జరిగే గిరిజన జాతర సమ్మక్క–సారక్క జాతరగా ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. భారత దేశంలో కుంబమేళా తర్వాత అత్యధిక మంది భక్తులు హాజరయ్యే జాతరగా ఖ్యాతి గాంచింది. కాగా మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురావడం మినహా మిగిలిన అన్ని కార్యక్రమాలుంటాయి. గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. మినీ మేడారం జాతరకు భక్తులు వేలాదిగా తరలిరానున్నారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలతోపాటు మహారాష్ట్ర, ఒడిషా, ఛాత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కూడా భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. మేడారం మహా జాతర తర్వాత వచ్చే ఏడాది మినీ జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# బీజేపీ కార్యాలయంపై దాడి సిగ్గు చేటు

అక్షర దర్బార్, తొర్రూరు : బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడికి పాల్పడడం సిగ్గుచేటని బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ అన్నారు. బీజేపీ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ...బీజేపీ తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పల్లె కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే దాడికి పాల్పడిన గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి, 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా నాయకుడు కస్తూరి పురేందర్, బీజేపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి ఫైండ్ల రాజేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పుట్ట మధూకర్ పరామర్శ..

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన బొమ్మ వీరమ్మ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందింది. వీరమ్మ భర్త బొమ్మ మల్లారెడ్డి, వారి కుటుంబ సభ్యులను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎండి తాజోద్దీన్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు అయూబ్ ఖాన్, మాజీ సర్పంచులు శనిగరం రమేష్, సిద్ధి లింగమూర్తి ఉన్నారు.



# బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

- గాంధీభవన్ ముట్టడికి బీజేపీ యత్నం
- పోలీసుల లాఠీచార్జి, పలువురి అరెస్ట్
- ప్రియాంకపై బీజేపీ నేత అనుచిత వ్యాఖ్యలే కారణం
- ఇవాళ ఉదయం బీజేపీ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ ఆందోళన
- ఇరు పార్టీల పరస్పర దాడులు..

అక్షరదర్బార్, హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ పై ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బీజేపీ నేత చేసిన అనుచిత వ్యాఖ్యలు కలకలంరేపాయి. కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటాపోటీగా నిరసనలు, ఆందోళనలకు దారితీశాయి. దీంతో అటు గాంధీ భవన్ వద్ద, ఇటు బీజేపీ కార్యాలయం ఎదుట తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ నేత వ్యాఖ్యలను ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ నేతలు ముందుగా.. బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం బీజేపీ కార్యాలయం వద్దకు చేరుకున్న పోలీసులు వారిని అక్కడ్నుంచి పంపించారు. అయితే ఘటన గురించి తెలుసుకున్న బీజేపీ కార్యకర్తలు, నాయకులు గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించారు. పెద్దఎత్తున గాంధీ భవన్ వద్దకు చేరుకున్న కాషాయం కార్యకర్తలు అక్కడ ఉన్న ఫ్లెక్సీలను చింపివేశారు. దీంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య పెద్దఎత్తున ఘర్షణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బీజేపీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# ఉద్యమకారుల ఫోరం మండల మండల అధ్యక్షుడిగా రవీందర్

అక్షర దర్బార్, శాయంపేట : ఉద్యమకారుల ఫోరం (టఫ్) శాయంపేట మండల అధ్యక్షులుగా ఇమ్మడిశెట్టి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా (టఫ్) కో– కన్వీనర్ పొడిశెట్టి గణేష్ తెలిపారు. ఈ ఫోరం (టఫ్) కమిటీకి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబారావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైనారు. టఫ్ ప్రధాన కార్యదర్శిగా చల్ల శ్రీనివాస్ మండల శాఖ ఉపాధ్యక్షులుగా ఎండి రఫీ, వనం దేవ రాజ్,మండల కోశాధికారిగా కానుగుల నాగరాజు ఎన్నికయ్యారు.



రవీందర్ ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

# కాంగ్రెస్ కన్నెర్ర

- హన్మకొండలో బీజేపీ దిష్టిబొమ్మ దహనం
- రమేష్ బిధూరి వ్యాఖ్యలపై ఆగ్రహం
- ఎంపీ ప్రియాంకగాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన



బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

అక్షరదర్బర్, హన్మకొండ: అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీపై ఢిల్లీ రాష్ట్ర కల్కాజీ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిధూరి చేసిన అనుచిత వ్యాఖ్యలను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మహిళా వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన రమేష్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలంటే కనీస గౌరవ, మర్యాద లేని వ్యక్తికి బీజేపీ పార్టీ టికెట్ ఇచ్చి వారికి ఓట్లు వేయమని అడగటం సిగ్గుచేటని అన్నారు. రమేష్ బిధూరి తన వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, బీజేపీ రమేష్‌ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పక్కన పెట్టి మత విద్వేషాలు, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం సరికాదన్నారు. బీజేపీ దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని, మహిళలను గౌరవించాలని ఆయన సూచించారు.

# బాపూజీ విగ్రహం ఏర్పాటుకు సహకరిస్తా

**- భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్**



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

అక్షరదర్బార్, భూపాలపల్లి: తెలంగాణ పోరాట యోధులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం 2025 న్యూఇయర్ క్యాలెండర్ ను జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆవిష్కరించారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్, రాష్ట్ర రాజకీయ విభాగం నాయకులు గూట్ల తిరుపతి, ఇప్పకాయల నరసయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలిపాక ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు బొద్దుల శంకర్, విక్రమ్ సేన, రైతు విభాగం నాయకులు తుమ్మ రమేష్, రాష్ట్ర మీడియా సెల్ విభాగం నాయకులు సామల శ్రీనివాస్, శేఖర్ నాని, సుభాస్ కాలనీ ఆదర్శ పద్మశాలి సంఘం అధ్యక్షు లు కొండ శీను కార్యదర్శి దుబాసి రాజం, జిల్లా యువ జన విభాగం ప్రధాన కార్యదర్శి క్యాతం అనిల్ కుమార్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి వంగ కుమారస్వామి, క్యాతం మహేందర్, దుబాసి సమ్మయ్య , రాచర్ల శ్రవణ్, తాళ్ల శంకర్ పాల్గొన్నారు.

మంగళవారం
07.01.2025
www.aksharadarbar.com

# కేసముద్రం కాంగ్రెస్‌లో అలజడి..!

- మండల వ్యాప్తంగా నామినేటెడ్ పదవులపై చర్చ
- పదవులన్నీ ఒకే వర్గానికి వెళ్తున్నాయని ముసలం




అక్షర దర్బార్, కేసముద్రం: మండలంలోని అధికార కాంగ్రెస్ పార్టీలో ముసలం అలుముకుంది. ఒకేపార్టీలో ఉంటున్నా.. నేతల మధ్య అగ్గి రాజేసుకుంటుంది. కలిసి నడుస్తున్నప్పటికీ నేతల మదిలోని కలంకం అలానే ఉండిపోయింది. అదే ఆకరికి.. చిలికి చిలికి గాలి వానల మారింది. నామినేటెడ్ పదవులు ఒకే వర్గానికి వెళ్తున్నాయని కష్టపడి పని చేసిన వర్గాలకు కనీసం గుర్తింపు ఇవ్వడం లేదనే వాళ్లలో వాళ్లే బూచు లాడుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో కాంగ్రెస్ వర్గ పోరు కొనసాగుతోంది. ఎమ్మెల్యే వర్గం,ప్రభుత్వ సలహదారు వేం వర్గం పోరు ఇప్పుడు రచ్చకు దారితీసుందని తెలుస్తుంది. ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పార్టీని గెలిపించిన స్థానిక నేతలకు అధికారంలోకి వచ్చాక కనీసం గుర్తింపు లేదని ఎమ్మెల్యే వర్గం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఇటీవల అనేక నామినేటెడ్ పదవులు మొత్తం ప్రభుత్వ సలహదారు వర్గానికే లబ్ధి చేకూరాయని, ఎమ్మెల్యే వర్గానికి కేవలం బుజ్జగింపులే మిగిలాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొన్నటికి మొన్న మార్కెట్ చైర్మన్ పదవి కూడా వారికే అందాయని,ఇప్పుడు నామినేటెడ్ పోస్టులు కూడా వారికే అందుతున్నాయని ఎమ్మెల్యే వర్గంలోని కాంగ్రెస్ నేతలు తీవ్ర నిరాశలో ఉన్నారని బహిరంగంగానే కార్యకర్తలు అనుకుంటున్నారు. ఎమ్మెల్యే వర్గంలోని నాయకులు ఒంటెద్దు పోకడలతో బలరాం నాయక్ వర్గీయులు, వేం వర్గీయులు కలిసి పని చేస్తున్నట్లు మండల నాయకులు అంటున్న మాట. ప్రభుత్వ సలహదారు వేం రాష్ట్రంలో చక్రం తిప్పుతుండగా.. స్థానికంగా ఓ కీలక నేత సిఫారసుతో పదవులు అన్ని ఆ వర్గానికే చెందుతున్నాయని ఎమ్మెల్యే వర్గం నేతలు చెప్తున్నారు. ప్రభుత్వ సలహదారుకి కింది స్థాయిలో కష్టపడిన కార్యకర్తలు ఎవరు,పార్టీని అంటిపెట్టుకొని ఉన్న కార్యకర్తలు ఎవరు అనే విషయాలు తెలిసినప్పటికీ.. ఓ కీలక నేత చెసిన సిఫారసులను నమ్మి పదవులు కట్టబెడుతున్నారని తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యే వర్గం తరపు కార్యకర్తలు ఆగ్రహంగా ఉన్నారు. కారాలు మీరాలు నూరుతున్నారు. మందలిస్తే.. మండిపడుతున్నారు. పలకరిస్తే.. తుఫానులా పేలుతున్నారు. ఎమ్మెల్యే తన వర్గంవారికి నచ్చజెప్పడం, బుజ్జగింపడంతోనే సరిపెడుతున్నారు. ఇప్పటికైనా అసలైన కాంగ్రెస్ శ్రేణులకు న్యాయం చేయాలని, పార్టీ కోసం కష్టపడ్డవారికి పార్టీలో, ప్రభుత్వంలో పదవులు కట్టబెట్టాలని కార్యకర్తలు కోరుతున్నారు. మరి ఆ దిశగా అధిష్టానం అడుగులు వేస్తుందా లేదా వేచి చూడాలి..



## 5న పోలింగ్ 8న రిజల్ట్

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా..
- ఈనెల 10న నోటిఫికేషన్, 17 వరకు నామినేషన్లు

అక్షరదర్బార్, న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. 70 శాసనసభ స్థానాలకు ఒకే దశలో పోలింగ్ నిర్వహిస్తామని ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. జనవరి 10న నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని, ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని ఆయన పేర్కొన్నారు.

### కేజ్రీవాల్ కు అఖిలేష్ మద్దతు

ఢిల్లీలో సమాజ్‌వాదీ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. బీజేపీని ఓడించే ఆప్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని అఖిలేశ్ తెలిపారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఇండియా కూటమి ప్రభావం చూపలేని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.




## చిన్నారుల ఆలోచన భేష్

### విద్యార్థులను అభినందించిన సీపీ

అక్షరదర్బార్, హన్మకొండ: మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సంగెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ ఈశ్వర్ సహకారంతో సే నో టూ డ్రగ్స్ అనే నినాదంతో పనికి రాని కాగితాలతో రూపొందించిన ప్రచార సామాగ్రిని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. చిన్నారులు ప్రయత్నం అభినందనీయమని, పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు

- ఎక్కడా లోపాలు తలెత్తొద్దు
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదేశం
- ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం
- ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు

అక్షరదర్బార్, వర్ధన్నపేట: ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశించారు. ఐనవోలు మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జాతర నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్‌రావుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య సేవలు అందించాలని, వివిధ ప్రాంతాల నుండి జాతరకు ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రోడ్ల మరమ్మతు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. ఆలయంలో శాశ్వత నిర్మాణాలకు నిధులు తీసుకువస్తానని, చారిత్రక ఆలయం కాబట్టి పురావస్తు అధికారులతో మాట్లాడి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ కూడా ఏర్పాటైందని నాగరాజు పేర్కొన్నారు. అంతకముందు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులు, నాయకులతో కలిసి మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐనవోలు క్రాస్ వద్ద కొత్తగా నిర్మించిన స్వాగత తోరణంను ఎమ్మెల్యేతో కలిసి జాతర చైర్మన్ ప్రారంభించారు.

## పట్టుబడిన వాహనాలకు వేలం

అక్షర దర్బార్,కాటారం : కాటారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడి స్వాధీనం చేసుకున్న వాహనాలకు వేలంపాట నిర్వహించనున్నట్లు కాటారం ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య ప్రకటనలో పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్శాఖ జిల్లా కార్యాలయంలో రేపు బుధవారం ఉదయం 11 గంటలకు వాహనాలను వేలం వేయనున్నట్లు వెల్లడించారు.ఇట్టి వేలం పాటలో పాల్గొనే వారు ధరావత్తుగా 50శాతం సొమ్ముని ముందస్తుగా చెల్లించాల్సి ఉంటుందని మిగతా మొత్తం వాహనం పొందిన తర్వాత చెల్లించాలని ఎస్సై వివరించారు.



క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఇక్బాల్

## అక్షర దర్బార్ క్యాలెండర్ ఆవిష్కరణ

అక్షరదర్బార్, వరంగల్: అక్షరదర్బార్ న్యూఇయర్ – 2025 క్యాలెండర్‌ను తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్, వరంగల్ మండల తహసీల్దార్ ఎండీ ఇక్బాల్ మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన పత్రిక యాజమాన్యం, సిబ్బంది, పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు.





## 22 లీటర్ల గుడుంబా స్వాధీనం

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండలం గంగిరేణిగూడెం నుండి పత్తిపాకకు ఆటోలో గుడుంబా తరలిస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. సుమారు 22 లీటర్ల గుడుంబా, ఆటోను స్వాధీనం చేసుకుని నిందితులు బానోతు మమత, దూలం మధుసూదన్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ డి.సులోచన, సివిల్ ఎస్ఐ పరమేష్, ఎఎస్ఐ కుమారస్వామి, కానిస్టేబుల్ ఖలీద్ పాల్గొన్నారు.